

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 316 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 13, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# బిల్డింగ్ అనుమతుల్లో.. అక్రమాలు !




**భవన నిర్మాణాల అనుమతుల్లో బలే మోసం**

**రాష్ట్ర మున్సిపల్ శాఖలో ముదిరిపోయిన అధికారులు**

**భూ తగాదాలకు ప్రధాన కారకులు మున్సిపల్ అధికారులే**

**ఆన్లైన్ సిస్టం అంటూ అక్రమ అనుమతులను కుప్పలు చేస్తున్నారు**

**భూ విచారణ లేకుండా అనుమతులు ఇవ్వడమేంట్రా దరిద్రు ల్లారా!**

**అవినీతి సంపాదన కోసం ఒకరి మీద ఒకరు పోటీపడి పనిచేస్తున్నారు**

**టీజీ ఈ బీపాస్ ఇంకా కొనసాగుతుంది**

**అనధికార అక్రమ లేఔట్ల అనుమతులకు లెక్కలు లేవు**

**లంచాలకు మరిగిన అధికారులు మున్సిపాలిటీలను భ్రష్టు పట్టిస్తున్నారు**

**భూ కబ్జాదారులకు అనుమతులు ఇవ్వడంలో ఎక్కడ చూసినా రాజకీయ పైరవీల జోరే : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :**

భూ కబ్జాలతో రెచ్చిపోతున్న తెలంగాణలో కట్టడి చేసే నాధులు కరువయ్యారని డాక్టర్ బరిగెల శివ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భూతగాదాలు పెరిగిపోవడానికి మున్సిపల్ కార్యాలయాలు మంజూరు చేస్తున్న భవన నిర్మాణాలకు సంబంధించిన అక్రమ అనుమతులే కారణమని క్షేత్రస్థాయిలో విమర్శించారు.ఆన్లైన్ అనుమతులంటూ అక్రమ నిర్మాణాలను మంజూరు చేసిన మున్సిపల్ అధికారులు బాధితులకు సమాధానాలు చెప్పలేక దాటివేస్తూ భూతగాదాల పంచాయతీలను పెంచి పోషిస్తున్నారని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణాల అనుమతులకు కఠినమైన నూతన చట్టాలను రూపొందించాల్సిన ప్రభుత్వాలు గత ప్రభుత్వం తీసుకువచ్చిన టీజీ “ఈ” బిపాస్ అక్రమంగా బిల్లింగ్ అనుమతులు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అక్రమ భవనాల నిర్మాణాలను చేపట్టిందని ఉన్నత స్థాయిలో విమర్శించిన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణాల అనుమతుల కోసం పాటిస్తున్న నియమాలలో ఇప్పటికీ గదే.... టీజీ “ఈ” బి పాస్ మాత్రమే ఉపయోగిస్తుండడం ఎంతటి మోసమో తెలంగాణ ప్రజలు ఇప్పటికీ గమనించలేకపోతున్నారని గుర్తు చేశారు.చట్టం ఏర్పడ్డాక నాలుగు సంవత్సరాలలో

- మిగతా 2లో..

## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే

సీఎం రేవంత్ రెడ్డి

ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఖరారు

తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం

24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి

దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ

ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

2



## సుప్రీమ్ కోర్ట్ చారిత్రాత్మక తీర్పు

7

జర్నలిస్టుల రక్షణకు కొత్త చట్టం అమలు



## కార్ల అమ్మకాల్లో టాటా మోటార్స్ సరికొత్త రికార్డ్

వెనకబడ్డ హ్యుందాయ్!


సెప్టెంబర్‌లో టాటా మోటార్స్ ఆల్ టైమ్ రికార్డ్ అమ్మకాలు

మార్కెట్ లీడర్‌గా మారుతీ సుజుకీ స్థానం మరింత పటిష్టం

అమ్మకాల్లో వెనకబడిన హ్యుందాయ్, కియా ఇండియా

ప్యాసింజర్ వాహనాల విక్రయాల్లో మొత్తం 6 శాతం వృద్ధి నమోదు

టూవీలర్ విభాగంలో హీరో మోటోకార్ప్ హవా, హెూండాకు షాక్




6

## యుద్ధ ప్రాతిపదికన మేడారం అభివృద్ధి పనులు : మంత్రి సీతక్క

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుత అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి

2



## తాలిబన్ల ఎదురుదాడి.. పాక్ సోల్జర్లు 15 మంది మృతి

హెల్మాండ్ ప్రావిన్స్ లో పాక్ సైన్యం వైమానిక దాడులు

కాల్పులతో విరుచుకుపడ్డ ఆఫ్ఘానిస్థాన్ దళాలు

సరిహద్దుల్లోని పలు ఔట్ పోస్టులు స్వాధీనం

2

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# బిల్డింగ్ అనుమతుల్లో బోలెడు అక్రమాలు

మొదటి పేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిర్మాణాల అనుమతులను కేవలం రెండు సంవత్సరాల కాల వ్యవధిలోనే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మంజూరు చేయడం చూడగమ్మతిగా ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మున్సిపల్ శాఖల అధికారులు విపరీతమైన అవినీతిలకు పాల్పడుతున్నారని బిల్డింగ్ అనుమతులు మంజూరు చేస్తున్న పద్ధతులు ప్రస్ఫుటంగా వెలుగులోనికి తెస్తున్నాయన్నారు.కోర్టు కేసులను మినహాయిస్తుండడం లిటిగెంటు కేసులను మినహాయిస్తూ కోర్టు కేసులు పూర్తయ్యేంతవరకు అనుమతులు ఇవ్వకుండా నిలువరించాల్సిన అధికారులు భూమి విచారణను స్పష్టంగా విచారించి విచారణ నివేదికల అనుమతులు మంజూరు చెయ్యకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో భవన నిర్మాణాల అనుమతులు మంజూరు చేయబడగా పట్టి అనుమతుల వ్యతిరేక బాధితులు మున్సిపల్ కార్యాలయాల చుట్టూ గగ్గోలు పెడుతూ తిరుగుతున్నారని అన్నారు.మౌఖిక మోక విచారణ నివేదికల ఆధారంగా భవన నిర్మాణాలను మంజూరు చేసినట్లయితే అధికారుల అక్రమ అనుమతుల బాగోతాలు బయటకు వస్తాయని మున్సిపల్ శాఖల అధికారులు అనుమతుల్లో ఎక్కడ స్థల పరిశీలన విచారణ నివేదికలను చూపించకుండా చాటుమాటున ఇస్తున్న దొంగ అనుమతులకు ప్రభుత్వ చట్టాన్ని ప్రత్యేకించి వాడుకుంటున్నారని తీవ్రంగా తప్పు పట్టారు.చివరకు అనుమతులు మంజూరు చేస్తున్న అధికారుల పేర్లను కూడా గోప్యంగా ఉంచుతున్నారంటే ఎంత దుర్మార్గమైన మోసం జరుగుతుందో ప్రజలు గమనించవలసిన వారై ఉండాలి అన్నారు.అక్రమ అనుమతులపై నిలదీస్తున్న నిజమైన పట్టాదారులను పట్టించుకోకుండా తప్పించుకు తిరుగుతూ న్యాయస్థానాలను చట్టాలను ధిక్కరిస్తూ నిజపట్టదారులకు అన్యాయం చేస్తుండటమే కాకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన అధికారులు దగ్గరుండి కట్టిస్తూ భూకబ్జాదారుల దగ్గర డబ్బులు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బాధిత ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు.ఇదంతా ఒకేత్తైతే కొంతమంది భూహక్కుదారులను మున్సిపల్ అధికారులు నేరుగా బెదిరిస్తూ మీ దిక్కున్న కాడ చెప్పుకో పొమ్మంటు ఎగతాళిగా వెళ్లగొడుతుండడం భరించరాని దుర్మార్గమన్నారు.చివరకు ప్రభుత్వ స్థలాలలో పార్కులలో నాల భూములలో పట్టాదారుల భూములలో అక్రమంగా చొరబడుతున్న భూకబ్జాదారులను మున్సిపల్ అధికారులే కబ్జాలు చేయండి అంటూ ప్రోత్సహిస్తున్నట్టుగా బిల్లింగ్ నిర్మాణాల అనుమతులను మంజూరు చేస్తున్న విధానాలు తెలియజేస్తున్నాయన్నారు.డబ్బులు ఇస్తే చాలు ఎంతటి అక్రమ అనుమతైనా రాత్రికి రాత్రే చక్కబడి పోతుందని తీవ్రంగా విమర్శించారు.ఒకవైపు జిల్లా రెవెన్యూ అధికారులలో ప్రధాన అధికారులైన కలెక్టర్లు పట్టాదారులకు అనుకూలమైన ఉత్తర్వులను భూ హక్కులను కల్పిస్తూ విచారణ నివేదికలు మంజూరు చేస్తుండగా వాటన్నిటిని తుంగలో తొక్కుతూ కేవలం డబ్బుల ఆశపడి మున్సిపల్ అధికారులు ప్రభుత్వాన్ని బజారున కీడుస్తుండమే కాకుండా అక్రమ అనుమతులు మంజూరు చేస్తూ అదే కరెక్ట్ అని నివేదికల రూపంలో కూడా సంతకాలు చేస్తూ ఆర్డర్లు మంజూరు చేస్తుండడం ఎంతటి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గమనించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను నియమించి అక్రమ నిర్మాణాలను అన్నిటిని కూల్చివేయిస్తున్న ప్రభుత్వం సాధారణ భూహక్కుదారుల హక్కులను బలవంతంగా లాక్కుంటూ కబ్జాలకు పాల్పడుతూ సామాన్యులను వేధిస్తున్న భూ కబ్జాదారులను రక్షించడంలో ముందుగా మున్సిపల్ అధికారులు తదుపరి పోలీస్ అధికారులు ఎంత చక్కని దుర్మార్గమైన ప్రదర్శనను ప్రదర్శిస్తున్నార్ ప్రభుత్వం పసిగట్టాలన్నారు.సామాన్యుల సాధారణ ప్రజల భూములను లాక్కోవడానికి భూకబ్జాదారులు ఎంతటి రువ్వడి కుట్రలను ప్రదర్శిస్తున్నారో వాటన్నిటికీ అనుగుణంగా పావులు కదుపుతున్న మున్సిపల్ పోలీస్ అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సాధారణ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారన్నారు.నిజాయితీని ప్రస్తావించాల్సి వస్తే మున్సిపల్ అధికారులు మంజూరు చేస్తున్న ఎక్కువ శాతం అనుమతుల్లో భూకబ్జాదారులకే సహకరిస్తున్నారని దానికి ప్రధాన కారణం స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు విచ్చలవిడి పైరవీలు కొనసాగిస్తున్నారని దానివల్ల పోలీస్ అధికారులు కూడా నిజమైన పట్టాదారులకు న్యాయం చేయడానికి వెనుకడుగు వేస్తున్నారని ఇదంతా కేవలం మున్సిపల్ అధికారులు దొంగ దారిన అవినీతి సంచుల ముతాలను నింపుకోవడానికి మాత్రమే చేస్తున్న మోసపు క్రియలని వాటిని తిప్పి కొట్టడం కోసం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరినారు. ఎక్కడ చూసిన భూ కాగితాలలో ఉన్న హద్దుల భూమికి మోకా పైన అనుమతులు మంజూరు చేయబడ్డ భూములకు ఏ విధమైన సంబంధాలు లేకుంటున్నప్పటికీ అధికారులు భవన నిర్మాణాల అనుమతులను మంజూరు చేయడంలో మాత్రం ఏకపక్ష కుట్రపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నారే తప్ప భూములకు సంబంధించిన'దస్తావేజులను వాటి హద్దులను వాటి హక్కులను పూర్తి వివరాలను ఏమాత్రం పసిగట్టడం గాని పరిగణించడం గానీ విచారించడం గాని చేయడం లేదన్నారు.పంది మురికి బురదలో పోర్లినట్టు ఎవ్వని సుక్కిన వాడు అక్రమ సంపాదనకు అలవాటు పడి ఇలా మోసాలు చేసుకుంటూ పోతే చివరకు వర్షపు జల్లుల వానలో కూడా తెలంగాణ రాష్ట్రం నిండుకుండలా మునిగిపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయని బాధ వ్యక్తం చేశారు.భవన నిర్మాణ అనుమతులలో నూతన చట్టాలను తీసుకొస్తే తప్ప మున్సిపల్ అధికారుల అక్రమ ఆగడాలకు అడ్డుకట్ట వేయలేం అనేది స్పష్టంగా అర్థమయిపోతుందన్నారు.నిజమైన భూహక్కుదారులను వేధించడానికి ఎంతటి తీవ్రమైన కుట్రలు జరుగుతున్నాయో వాటి వెనకాల కేవలం మున్సిపల్ అధికారుల అక్రమ అనుమతులు ఒకటైతే రాజకీయ ఒత్తిళ్లు ప్రధానంగా కొనసాగుతున్నట్లుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మించబడుతున్న అక్రమ నిర్మాణాలు వెలుగు చూపిస్తున్నాయన్నారు.రోడ్ల స్థలాలు పార్కుల స్థలాలు చెరువులను అసైన్డ్ భూములను ఇలా చెప్పుకుంటూ పోతే వందల సంఖ్యలో ప్రభుత్వ భూములు అన్నిటిని కనబడకుండా మాయం చేయిస్తున్నది కేవలం మున్సిపల్ అధికారులేనని ప్రభుత్వం ఇకనైనా పసిఘట్టాలన్నారు.నిజమైన భూహక్కుదారులను వాళ్లకు సంబంధించిన భూపత్రాలను బూచిగా చిత్రీకరిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో పోలీసు వ్యవస్థలో సమాజంలో వాళ్లను తలెత్తుకోకుండా చేస్తున్నారని అలాంటి సందర్భంలో మానసిక ఒత్తిళ్ళను ఆర్థిక శారీరక వృత్తులను తట్టుకోలేక కొంతమంది అసువులు బాస్తున్నారని అయినా మున్సిపల్ అధికారుల అహంకారపు అక్రమ పద్ధతులు మాత్రం మారకపోవడం రాష్ట్రాన్ని ఎటువైపు నడిపిస్తుందో తెలియడం లేదన్నారు.భూ పత్రాలు సంబంధించిన ఆధారాలను తార్మారు చేయడంలో మున్సిపల్ అధికారులను మించిన అధికారులను ఎక్కడా చూడలేమన్నారు.కోర్టు కేసులకు సంబంధించిన భూములకు అనుమతులు మంజూరు చేసే ముందు కోర్టు కేసులలోని ఆధారాలను లెక్కలేకుండా చూస్తుండడం గమనిస్తుంటే కొంతమంది మున్సిపల్ అధికారులు తాగుడుకు బానిసలై అవినీతి సంపాదనకు బానిసలై దిగజారిపోతున్నారని అన్నారు.కలెక్టర్ల నివేదికలను కాలిపోయిన బూడిద మట్టిల చూస్తున్నారు తప్ప అందులోని సారాంశం భూహక్కులను పరిగణలోనికి తీసుకోవడం లేదన్నారు.ఏం చేసైనా అక్రమాలను పెంచి పోషిస్తూ ఎక్కువ మొత్తంలో సంపాదించుకోవాలనే ఏకైక లక్ష్యాన్ని మాత్రం మున్సిపల్ శాఖల అధికారులు కొనసాగిస్తున్నట్లుగా బట్టబయలైపోతుందన్నారు.రాష్ట్రం మొత్తం అక్రమ అనుమతులతో రెచ్చిపోతున్నారని ప్రభుత్వ మున్సిపల్ శాఖల వ్యవస్థలను ప్రైవేట్ వ్యాపారాల సంస్థలుగా మార్చేస్తున్నారని విమర్శించారు.స్థలాలను పరిశీలించకుండా అనుమతులు ఇస్తుండడం దేశవ్యాప్తంగా తెలంగాణలోనే చూస్తున్నామని తప్పు పట్టారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖలకు కొత్త మాస్టర్ ప్లాన్లను తయారు చేస్తున్నామంటూ వాటిని రూపుదిద్దించే క్రమంలో అక్రమాలను వెలుగు తీస్తామంటూ ప్రభుత్వం ఒక వైపు చెప్తూనే ఇలా లక్షల సంఖ్యలో అక్రమ అనుమతులను మంజూరు చేస్తుంటే గమ్మున ఊరుకుంటుండడం దేనికి నిదర్శనమో ప్రభుత్వం తెలియజేయాలన్నారు.మున్సిపల్ అధికారుల ఏకపక్ష నిర్ణయాల వల్ల లేని భూములకు అక్రమంగా అనుమతులు ఇస్తూ భూకబ్జాదారులతో పోలీస్ పవర్ను ఉపయోగించుకొని అక్రమ భవనాల నిర్మాణాలు చేపట్టుకొండంటూ భూకబ్జాదారులకు సూచనలు ఇస్తుండడం కేవలం నిజమైన భూహక్కుదారులు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్న సందర్భంలో భూ కబ్జాదారులతో చేతులు కలిపి నిజమైన పట్టాదారులను పోలీస్ అధికారులచే వేధింపులకు గురి చేస్తున్నారని అలాంటివి ప్రస్తుత తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వాల్లో కోకోల్లలంగా కొనసాగుతున్నాయి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ అధికారులు చేపడుతున్న బిల్లింగ్ నిర్మాణాల అనుమతులలో ఉత్పన్నమవుతున్న భూతగాదాలను నియంత్రించడానికి తప్పు చేస్తున్న అధికారులను ఉద్యోగంలో కెళ్ళి తొలగించే చట్టాన్ని తీసుకురావాలని దానితోపాటు రాష్ట్ర మున్సిపల్ శాఖ భవన నిర్మాణం అనుమతులను ప్రక్షాళన చేయాలని పేర్కొన్నారు.లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం తీరని తిప్పలు ఎదుర్కోవాల్సి వస్తుందని హితవు పలికారు.

## సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకుందాం

### రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం




**హసన్‌పర్తి (హనుమకొండ) జై భీమ్ న్యూస్**

సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకొని, రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం అని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం హసన్‌పర్తి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)కు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అవినీతిపరుల గుండెల్లో మారణాయుధమని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని సక్రమంగా వినియోగించి ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని కోరారు. ఆర్టీఐ చట్టం 2005 భారత పౌరులకు ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందే అధికారాన్ని కల్పించింది. ఈ చట్టం ద్వారా ప్రజాస్వామ్య పాలన బలోపేతం అవుతుంది. అవినీతి అరికట్టడానికి ఇది ఒక కీలక ఆయుధం అని రమేష్ కుమార్ తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఈ చట్టాన్ని అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజేందర్ మాట్లాడుతూ ၊ కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కును బలహీనపరచే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజల దగ్గరికి సమాచారం రాకుండా మరో చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. పౌర సమాజం దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, హసన్‌పర్తి మండల కార్యదర్శి అడేపు రమ, నాయకులు పుల్ల రవి (మాజీ సర్పంచ్), కుమారస్వామి (ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయ అవార్డు గ్రహిత), గిద్దె స్వామి, రాజు, కిరణ్, మధు, లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో ఆరోగ్య భవిష్యత్తు

### నిండు జీవితానికి రెండు చుక్కలు

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

హనుమకొండలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య, అలాగే వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ 0 నుంచి 5 ఏళ్లలోపు ప్రతి బాలబాలికకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి. ఈ చుక్కల వలన పిల్లల్లో అంగవైకల్యం సంభవించే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చు అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకువెళ్లి వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన తరం రూపుదిద్దుకోవడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. పోలియో నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అంగన్వాడీ, ఆశా, వైద్య సిబ్బందికి డాక్టర్ అప్పయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన మేడారం అభివృద్ధి పనులు : మంత్రి సీతక్క

### సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుత అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి

**ములుగు, జై భీమ్ న్యూస్**



మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లులకు ముక్కులు చెల్లించుకున్న అనంతరం రాష్ట్ర గిరిజన, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ ၊ మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తరించి, గుడిని అద్భుతంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన దర్శనం, సదుపాయాలను కల్పించాలన్నదే సీఎం గారి ఉద్దేశం" అని తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు సాగుతున్నాయి. వారం క్రితమే పనులు ప్రారంభమైనప్పటికీ ఇప్పటికే జాతర రాకముందే భక్తులు పెద్ద ఎత్తున దర్శనార్థం వస్తున్నారు. తల్లులపై ప్రజల విశ్వాసం రోజురోజుకి పెరుగుతోంది," అని ఆమె అన్నారు. మంత్రి సీతక్క తెలిపారు. మేడారం పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పనులు జరుగుతున్నాయి. గుడి అభివృద్ధిలో నాకు భాగస్వామ్యం దక్కడం నా అదృష్టం. ఈ క్రమంలో సీఎంకి, జిల్లా ఇంచార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎండోమెంట్స్ మంత్రి సురేఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు. ప్రతి దశలో పూజారులను సంప్రదిస్తూ పనులు కొనసాగుతున్నాయి. గుడి నిర్మాణంలో ఆదివాసుల చరిత్ర, సమ్మక్క%-%సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు కుటుంబాల త్యాగాలను, పూజారి వంశాల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా అభివృద్ధి జరుగుతోంది అని సీతక్క వివరించారు. నాకు జన్మనిచ్చింది సమ్మక్క%-% సమ్మయ్య, కానీ పునర్జన్మ ఇచ్చింది సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద గోవిందరాజులు. ఈ స్థాయికి నన్ను తీసుకువచ్చినది తల్లుల కృపే. ములుగు ప్రజలు ఇచ్చిన ప్రేమ, మద్దతుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను," అని మంత్రి పేర్కొన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా, వెయ్యేళ్లు నిలిచేలా మేడారాన్ని అభివృద్ధి చేస్తాం. తల్లుల సేవలో, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండుతాను. తల్లుల గొప్ప కీర్తిని కించిత్ తగ్గకుండా ముందుకు తీసుకెళ్తాం అని మంత్రి సీతక్క అన్నారు.

## తాలిబన్ల ఎదురుదాడి.. పాక్ సోల్జర్లు 15 మంది మృతి

### హెల్మాండ్ ప్రావిన్స్ లో పాక్ సైన్యం వైమానిక దాడులు

### కాల్పులతో విరుచుకుపడ్డ ఆఫ్ఘానిస్థాన్ దళాలు

### సరిహద్దుల్లోని పలు ఔట్ పోస్టులు స్వాధీనం

**ఆఫ్ఘానిస్థాన్, అక్టోబర్ 12 (జై భీమ్ న్యూస్):**

ఆఫ్ఘానిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడులకు ప్రతీకారంగా తాలిబన్లు కాల్పులతో విరుచుకుపడుతున్నారు. సరిహద్దుల్లోని పాక్ జవాన్లపై మెరుపు దాడులు చేసి ఔట్ పోస్టులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 15 మంది పాక్ సైనికులు మరణించినట్లు సమాచారం. కునార్, హెల్మాండ్ ప్రావిన్సులలో డ్యూరాండ్ లైన్ వెంబడి పాకిస్తాన్ సైన్యం నుంచి తాలిబన్ దళాలు అనేక అవుట్‌పోస్టులను స్వాధీనం చేసుకున్నాయని ఆఫ్ఘానిస్థాన్ రక్షణ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. హెల్మాండ్ ప్రావిన్స్ ప్రభుత్వ అధికార ప్రతినిధి మౌలావి మహమ్మద్ ఖాసీం రియాజ్ మీడియాతో మాట్లాడుతూ.. శనివారం రాత్రి డ్యూరాండ్ లైన్ వెంబడి పాక్ బలగాలతో జరిగిన ఘర్షణలో దాదాపు 15 మంది శత్రుదేశ సైనికులు మరణించారని చెప్పారు. ఇటీవల కాబూల్, పక్టికా ప్రావిన్స్ లలో పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగానే బార్డర్ లో కాల్పులు జరిపినట్లు ఆయన వెల్లడించారు. హెల్మాండ్ తో పాటు కాందహార్, జాబుల్, పక్టికా, పక్టియా, ఖోస్ట్, నంగార్హార్, కూనార్ ప్రాంతాల్లోని పాకిస్థానీ ఔట్ పోస్టులను లక్ష్యంగా చేసుకుని ఆఫ్ఘానిస్థాన్ బలగాలు దాడులు చేస్తున్నాయని వివరించారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా



# బి.సి బంద్ కు అన్ని పార్టీల నాయకులు 14వ తేదీన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలి

**వరిపల్లి అనిల్ కుమార్, టి.ఆర్.పి రాష్ట్ర యువ నాయకులు**



జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :

తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా,14వ తేదీన నిర్వహించబడుతున్న బీ.సీ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీ.సీ వర్గానికి చెందిన నాయకులు తమ పార్టీ వైఖరిని పక్కన పెట్టి ఒకే వేదికపై నిలబడి మద్దతు తెలపాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న డిమాండ్ ప్రజల మనసులోని నినాదం. ఈ బంద్ రాజకీయ ప్రయోజనం కోసం కాదు, బీసీ వర్గం కోసం, సమాన హక్కుల కోసం. అందువల్ల అన్ని పార్టీలు, ముఖ్యంగా బీసీ నాయకులు, ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం ద్వారా తమ వర్గం పట్ల బాధ్యత చూపాలి" అని అన్నారు. అలాగే, బంద్ రోజున బీ.సీ యువత, విద్యార్థులు, సంఘాలు, ప్రజా ప్రతినిధులు సమైక్యంగా పాల్గొని శాంతియుతంగా మన ఐక్యతను చూపించాలని అనిల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎర్రబెల్లి ప్రచారం





జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు,మధురనగర్లో సమీక్ష సమావేశం జూబ్లీహిల్స్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపే ధ్యేయంగా అందరూ కలిసి పని చేయాలనీ జీ.హెచ్.ఎం.సీ కార్పొరేటర్ దేదీప్య రావు, సమక్షంలో డివిజన్ ఇంచార్జిలతో సమావేశం జరిపి వారికి దిశానిర్దేశం చేసి కాలనీలో ప్రచారంలో భాగంగా ప్రచారం చేస్తూ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఈ సందర్భంగా ప్రతీ ఓటర్ కి గతంలో మన ప్రభుత్వం కె.సి.ఆర్ ఏం చేశారు. ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది అని, తెలియపరచాల్సిన అవసరం ఉంది అని అన్నారు. రాబోయే ఉపఎన్నికలో ఖచ్చితంగా బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యారావు, అబ్జార్వర్ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు గారు, స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు, పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాకతీయుల గడ్డ క్రీడాకారుల అడ్డా

**బంగారు పతకం సాధించిన పారా అథ్లెట్ జీవంజి దీప్తి కీ అభినందనలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి**



జై భీమ్ న్యూస్ (వరంగల్)

పారా అథ్లెట్ జీవంజి దీప్తి ఆస్ట్రేలియాలో బ్రిస్బేన్ లో జరుగుతున్న " విర్చ్యూస్"వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన అథ్లెట్ జీవంజి దీప్తి ఆదివారం జరిగిన ఫైనల్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది . ఈ విషయం తెలుసుకొని పర్వతగిరి మండల ముద్దుబిడ్డ పారా అథ్లెట్ లిజీవంజి దీప్తికి, దీప్తి కోచ్,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేసి మరెన్నో పథకాలు సాధించాలని కోరుకుంటూ దేశ నలుమూలల కాకతీయ గడ్డ పై జీవంజి దీప్తి పేరు తార స్థాయి లో నిలవాలి,అని జీవంజి దీప్తి కీ హార్దిక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

# పల్స్ పోలియో మనందరి సామాజిక ఆరోగ్య బాధ్యత





**ప్రతి ఒక్కరు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**జీ.ఎం.ఎచ్ హనుమకొండలో పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే,మేయర్,కలెక్టర్,కమిషనర్**

జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, మునిసిపల్ కమిషనర్ శ్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి.పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం. భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతాం. తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కో కుటుంబం, ఒక్కో చిన్నారి కూడా ఈ కార్యక్రమం నుండి మిగలకుండా ఉండాలి.మన పిల్లల పట్ల ఇది మన బాధ్యత మాత్రమే కాదు ఒక సామాజిక బాధ్యత కూడా. ప్రభుత్వం, ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతోంది. ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు. పోలియోని పూర్తిగా నిర్మూలించాలంటే మనం అందరం కలిసి పనిచేయాలి. అనంతరం హాస్పిటల్ లో మెటర్నటి వార్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి.శ్రీనివాస్ రావు,డి.ఎం.హెచ్. ఓ అప్పయ్య,జి.ఎం.హేచ్ సూపరెండెంట్ విజయ లక్ష్మి, సీనియర్ నాయకులు సేయింట్ పాల్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

# ఏ పార్టీకైనా కార్యకర్తలే పునాది





**కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది..**
**విశ్వాసం, ఆసక్తి ఉన్నవారు డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవాలి..**
**పి.సి.సి పరిశీలకులు అందరి అభిప్రాయాలను సేకరిస్తారు..**
**ఎంపిక, ఎన్నిక విధానంతోనే పార్టీ నిర్మాణం..**
**సామజిక న్యాయానికి రేవంత్ సర్కార్ పెద్ద పీట వేస్తుంది..**
**బీ.జే.పీ, బి.ఆర్.ఎస్ పార్టీలు బిసిలపైన కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాయి..**
**ఏ పార్టీ అయినా బి.సిలకు 42 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకం అని చెప్పే సాహసం చేయగలవా..**
**విప్లవాత్మక నిర్ణయాలు కొంత ఆలస్యం అయినప్పటికీ చివరికి విజయం సాధిస్తాయి..**
**బి.సిలకు 42శాతం రిజర్వేషన్లు తప్పక అమలు చేయాల్సిన పరిస్థితి త్వరలోనే వస్తుంది..**
**బిసి రిజర్వేషన్ల పేటెంట్ సీ.ఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుంది..**
**నియోజకవర్గంలో పార్టీని పునర్ నిర్మాణం చేసుకుందాం.**
**పార్టీ బలోపేతనికి అందరం కలిసి కుటుంబ సభ్యులుగా పని చేద్దాం..**

జై భీమ్ న్యూస్ (స్టేషన్ ఘనపూర్)

సామజిక న్యాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్.కన్వెన్షన్ లో సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డి.సి.సి అధ్యక్ష పదవి ఎన్నిక కొరకు ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఏఐసిసి పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్ టీ.పి.సి.సి పరిశీలకులు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎండి అవేజ్, శ్రీకాంత్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో డిసిసి అధ్యక్ష పదవిపై ఆసక్తి ఉన్న నాయకుల నుండి పి.సి.సి పరిశీలకులు దరఖాస్తులు స్వీకరించారు. అలాగే నియోజకవర్గ నాయకుల నుండి అభిప్రాయాలను సేకరించారు. అంతకుముందు నిర్వహించిన మీడియా సమావేశంలో పి.సి.సి పరిశీలకులు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పార్టీ పదవుల ఎన్నిక పారదర్శకంగా జరగాలని ఒక మంచి సంప్రదాయాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. ఏ పార్టీకి అయినా కార్యకర్తలే పునాది అని, అలాంటి కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పుడే పార్టీ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిలబడగలుగుతుందని తెలిపారు. ఎంపిక మరియు ఎన్నిక విధానంపై పార్టీ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. బి.సిలపైన బీ.జే.పీ, బి.ఆర్.ఎస్ పార్టీలు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ మంత్రులు, ఎం.పీలు బి.సి రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకం అని ప్రకటించే ధైర్యం ఏ పార్టీకి అయినా ఉందా అని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే రోజు ఖచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.విప్లవాత్మక నిర్ణయాలు, విప్లవ ఉద్యమాలు విజయం సాధించడంలో ఆలస్యం అయినా చివరికి తప్పక విజయం సాధిస్తాయని అన్నారు. విప్లవ ఉద్యమాలకు పేటెంట్ వచ్చినట్లుగా బిసి రిజర్వేషన్ ల పేటెంట్ సీ.ఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని అన్నారు. అభివృద్ధిలో అడుగడుగునా అడ్డుకాలు వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. అసలు తెలంగాణ ఏర్పడడమే బిజెపికి ఇష్టం లేదని, తల్లిని చంపి బిడ్డను బతికించారు అని మోడీ చేసినా వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. విచ్చలవిడిగా భూ కబ్జాలు, అవినీతికి పాల్పడి వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని ధ్వజమేతారు. కేసీఆర్ కుంగిపోయిన కాళేశ్వరం కట్టారని, పిసి ఘోష్ కమిషన్ కే.సీ.ఆర్, హరీష్ రావు లను దోషులుగా నిలబెట్టిందని అన్నారు కే.టీ.ఆర్ ఈ కార్ రెస్ కేసులో ఉండగా, కవిత మద్యం కుంబకోణంలో జైలుకు వెళ్లి వచ్చారని ఇలా వాళ్ళు చేసిన పాపాలకు కేసుల చుట్ట, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఏద్దేవా చేశారు. ఇప్పుడు దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ వ్యవహరించడం, కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, 21వేల కోట్ల రుణ మాఫీ, 9వేల కోట్ల పెట్టుబడి సాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళని, ప్రభుత్వంపై జరుగుతున్న దాడిని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఖండించాలని సూచించారు. గత ప్రభుత్వం, ఎమ్మెల్యే ఏ విధంగా పని చేశారు... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఏ విధంగా పని చేస్తున్నారు అనే విషయాన్నీ ప్రజలకు వివరించాలని తెలిపారు. అన్నింటిని మర్చిపోయి నియోజకవర్గంలో పార్టీని పునర్ నిర్మాణం చేసుకుందామని, పార్టీ బలోపేతానికి అందరం కుటుంబ సభ్యులుగా కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్లు లావణ్య శిరీష్ రెడ్డి, శివ రాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్లు, సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి

**కుటుంబసభ్యుల ఆందోళన**

జనగామ జై భీమ్ న్యూస్

జనగామ సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మల్లేష్ అనే ఖైదీ మృతిచెందాడు. సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ ఒక కేసులో రిమాండ్‌లో ఉండగా, నిన్న సబ్ జైలు లోపలే బ్లీచింగ్ పౌడర్ తాగి ఆత్మహత్య యత్నం చేసినట్టు సమాచారం. తక్షణమే స్పందించిన జైలు అధికారులు అతడిని జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గత రాత్రి (శనివారం) మల్లేష్ మృతి చెందాడు. మల్లేష్ మృతిపై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జైలు అధికారుల నిర్లక్ష్యమే నా భర్త మృతికి కారణం అంటూ మృతుని భార్య వారాల హైమ నేతృత్వంలో సబ్ జైలు ఎదుట ఆందోళన చేపట్టారు. మృతుడి కుటుంబం ఈ ఘటనపై జనగామ డీసీపీకి ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కొత్తకోట రచనలు సామాజిక మార్పు కలిగిస్తాయి





### కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్

### కొత్తకోటా రచించిన 'పుంజు తోక' సంపుటి ఆవిష్కరణ

**జై భీమ్ న్యూస్ ( హన్మకొండ)**

కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచనలు సామాజికంగా మార్పు కలిగించే విధంగా వున్నాయని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. మిత్ర మండలి అధ్వర్యంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటి అవిష్కరణ సభను ఆదివారం హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వల చేసారు. అనంతరం అంపశ్య నవీన్ చేతుల మీదుగా కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటిని అవిష్కరించారు. ఈ సందర్భంగా అచార్య బన్న అయిలయ్య, నాగిళ్ళ రామశాస్త్రి, వి.ఆర్ విద్యార్థి పుంజు తోక సంపుటిలోని కవితలపై వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధి అంపశయ్య నవీన్ మాట్లాడుతూ కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటిలోని సామాజిక స్ఫూర్తి కలిగించే రీతిలో కవితలు వున్నాయని. కొత్తకోట కవితలు అభ్యుదయ రచనలుగా వున్నాయి కావున శ్రీనివాస్ రెడ్డి గారిని అభ్యుద కవిగా భావిస్తున్నానని. సుధీర్ఘ కాలం పోలీస్ శాఖలో తాను పనిచేసిన తన గురించి ఈ సంపుటిలో ప్రస్తావించకపోవడం గమనార్హమని. ముఖ్యంగా ఈ సంపుటి పూర్తిగా నవరసాలతో కూడిన వుందని, పోలీసులను కూడా చులకనగా చూడవద్దని, వారుసైతం ప్రాణత్యాగాలు చేస్తూ దేశ సేవ చేస్తున్నవారే అంటూ సంపుటిలో కొత్తకోట చక్కగా వివరించడం జరిగిందని. సమాజాన్ని పరిశీలించి,సమాజంలో జరుగుతున్నటువంటి మానవనీయమైన సంఘటనలపై చలించి,స్పందించే మనస్సు వున్నవారు, తన భావాలను అక్షర రూపంలో రూపంలోకి మార్చగలిగిన వారే కవితలు, నవలలు వ్రాయగలరని, రాబోవు రోజుల్లో కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి ద్వారా మరిన్ని అభ్యుదయ రచనలు రావాలని అంపశయ్య కోరారు. విశ్రాంత ఐ.పి.ఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నాకు ప్రత్యేక అనుభూతులను మిగిల్చింది, నేను ఇక్కడ ట్రైనింగ్ ఏ.ఎస్పీ.గా పనిచేయడంతో పాటు, ఇదే జిల్లా ఏస్పీగా పనిచేసే భాగ్యం తనకు కలిగిందని. విద్యార్థి దశ నుండి కవితలు రాయడం అలవాటని, నేను వ్రాసిన కొన్ని అనాడే ప్రచురితం అయ్యాయని, పోలీస్ అధికారి అయ్యాక నా అనుభవాలను కేవలం నావరకు మాత్రమే పుస్తకంలో వ్రాసుకునేవాడినని ఈ పుస్తకం రాయడంలో ఎంతో మంది శ్రీశ్రీ,చలం, కాళోజీ లాంటి కవులతో పాటు సినీ దర్శకులు సత్యజిత్‌రే, నర్సింగరావు లాంటి నాకు స్ఫూర్తి నిచ్చారాని, ముఖ్యంగా సాహిత్యమనేది సంస్కరం అందించడం మానవ విలువలను కాపాడుతుందని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చివరగా ఈ కార్యక్రమములో వరంగల్ సాహిత్యవేత్త మల్యాల మనోహర్ రావు కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డితో వున్న పరిచయాన్ని తెలియజేస్తూ ముగింపు ప్రసంగాన్ని చేసారు. ఈ కార్యక్రమములో ట్రై సిటికి చెందిన సాహిత్యవేత్తలతో పాటు, పోలీస్ అధికారులు, ఉద్యోగులు, పాల్గోన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బి.ఆర్. భగవాన్ దాస్ 22వ వర్ధంతి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రఖ్యాత కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ బి.ఆర్. భగవాన్ దాస్ 22వ వర్ధంతి కార్యక్రమం హన్మకొండలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ భగవాన్ దాస్ సేవలను స్మరించారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ %-% 1987లో రాజకీయాల్లోకి వచ్చిన నన్ను అన్నగా ఆదరించి, మార్గనిర్దేశం చేసిన మహానుభావుడు భగవాన్ దాస్. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎస్. ఆర్. ఎస్. పి ప్రాజెక్టు ద్వారా నీళ్లు రావాలంటే పోచంపాడు ప్రాజెక్టే శరణ్యం అని భావించి ఉద్యమాలు నడిపిన వ్యక్తి" అని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% ఎస్. ఆర్. ఎస్. పితోపాటు ఆజంజాహి మిల్లు పరిరక్షణ, ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ప్రజా పోరాటాలు చేసిన ఘనత భగవాన్ దాస్‌దే" అని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ %-% "బీడీ, హమాలీ, గీత, టైలర్, ఆటోరిక్షా డ్రైవర్లు, సినిమా కార్మికులు, భూసేకరణ బాధితులు వంటి బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిశలు కృషి చేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు జోరుక రమేష్, స్వామి చరణ్, సిపిఐ నేతలు జ్యోతి, కరుణాకర్, బుద్ధభవన్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, భగవాన్ దాస్ కుటుంబ సభ్యులు డాక్టర్ రాజ సిద్ధార్థ, బి.ఆర్. లెనిన్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా సుర్కంటి అనూప్ రెడ్డి



**చౌటుప్పల్: జై బీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం లో ఆదివారం రోజున రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులు గా సుర్కంటి అనూప్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు జక్క యాదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి దోనూరి కిరణ్ కుమార్ రెడ్డి,సహయ కార్యదర్శి వరకాంతం ప్రశాంత్ రెడ్డి కోశాదికారి బల్గూరి సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి,పిన్నింటి రాజశేఖర్ రెడ్డి,తుమ్మల సాయి రెడ్డి, వరకాంతం ప్రమోద్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా సురుకంటి సత్తిరెడ్డి బూడిద దేవేందర్ రెడ్డి సుర్కంటి మోహన్ రెడ్డి,పరకాంతం రంగారెడ్డి, వరకాంతం జంగారెడ్డి,దోనూరు జనార్దన్, రెడ్డి,సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి,బూషిరెడ్డి మహేందర్ రెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి తదితరులు ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో క్రెడాయి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని






**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

హనుమకొండ నగరంలోని పబ్లిక్ గార్డెన్స్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో క్రెడాయి (క్రెడాయ్) వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు క్రెడాయి వ్యవస్థాపకులకు అభినందనలు తెలిపారు. నిర్మాణ రంగంలో విశేష సేవలందిస్తున్న క్రెడాయి సంస్థ సామాజిక బాధ్యతను కూడా అలవరుచుకుంటూ రక్తదాన వంటి కార్యక్రమాలు చేపట్టడాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప పుణ్యకార్యం. ఇలాంటి కార్యక్రమాలకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం ఆనందకరం. క్రెడాయి సంస్థ నిర్మాణ రంగంతో పాటు సామాజిక సేవలోనూ ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు,క్రెడాయి వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్ , క్రెడాయి సభ్యులతో పాటు, నగర ప్రముఖులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీ.సీ.సీ అధ్యక్షుల నియామకాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

వరంగల్ ఉమ్మడి జిల్లాలో 3 జిల్లాల అధ్యక్షులు బీసీలకు కేటాయించాలిలిబీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్. టీపీసీసీ త్వరలో చేపట్టబోయే డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన బీ.సీ డిక్లరేషన్ ను అమలు చేసే దశలో భాగంగా సంస్థాగతంగా నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ పదవులను కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో నియమించబోయే డీసీసీ అధ్యక్ష పదవులలో బీసీల జనాభా దామాషా ప్రకారం 17 జిల్లాల డీసీసీ అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా, వరంగల్ ఉమ్మడి 6 జిల్లాల్లో 3 డీసీసీ అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించి, బీసీలకు సముచిత స్థానం కల్పించి, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ టీపీసీసీని కోరారు.

## డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

### జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు



**వరంగల్ జై భీమ్ న్యూస్**

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ "ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అనే కొత్త పాఠ్యాంశాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ పాఠ్యాంశాన్ని 6వ నుండి 9వ తరగతుల విద్యార్థులకు బోధించనున్నారు. ఈ కొత్త సబ్జెక్టును సమర్థవంతంగా బోధించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో అక్టోబర్ 14 నుండి 16 వరకు మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు తెలిపారు. ఈ శిక్షణలో ప్రభుత్వ, స్థానిక సంస్థల, తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల ఫిజికల్ సైన్స్, గణితశాస్త్రం ఉపాధ్యాయులు పాల్గొనాల్సి ఉంటుంది. శిక్షణ మండలాల వారీగా రెండు కేంద్రాల్లో నిర్వహించబడుతుంది.. బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నర్సంపేటలో – రాయపర్తి, సంగం, వర్ధన్నపేట, వరంగల్, ఖిలా వరంగల్ మండలాల ఉపాధ్యాయులు హాజరు కావాలి. జయముకి ఇంజనీరింగ్ కళాశాల నెక్కొండలో – గీసుకొండ, దుగ్గొండి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, ఖానాపూర్, నెక్కొండ, పర్వతగిరి మండలాల ఉపాధ్యాయులు పాల్గొనాలి. ఉపాధ్యాయులు తమ లాప్‌టాప్‌లు లేదా ట్యాబ్‌లు, అలాగే ఇటీవల విద్యాశాఖ అందజేసిన "ఏ బుక్ ఆన్ డిజిటల్ ఆర్ఎన్" మోడల్స్ వెంట తెచ్చుకోవాలని డీఈఓ సూచించారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# గ్రామస్తుల చైతన్యంతో పోలియో డ్రైవ్ విజయవంతం





**పల్స్ పోలియో మనందరి సామాజిక ఆరోగ్య బాధ్యత**

**ప్రతి ఒక్కరు పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**హన్మకొండ జిల్లా (అంబాల) జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మండల వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ నాగరాజు, సూపర్వైజర్ వెంకటరమణారెడ్డి, పిడిఎంఓ (ఎం.ఎల్.హెచ్.పి) కొమరవెల్లి మానస మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలియో డ్రాప్ కేంద్రంలో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకువచ్చి చుక్కలు వేయించగా, వైద్య సిబ్బంది చురుకుగా సేవలందించారు. ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ ు పల్స్ పోలియో కార్యక్రమం మనందరి సామాజిక ఆరోగ్య బాధ్యత అని పేర్కొన్నారు. 0 నుండి 5 ఏళ్లలోపు ప్రతి బాలబాలికకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ చుక్కలే రేపటి ఆరోగ్యవంతమైన జీవితానికి పునాది అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం జి. జ్యోతి, ఆశా కార్యకర్తలు ఎం.డి. శన్ను, బి. సరళ, ఎం. కవిత, టి. రమాదేవి, జి. ఇంది, అంగన్వాడీ టీచర్ ఎం. రజిత, కాంచనకుంట్ల శ్రీలత, కుక్కల శ్రీలత సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు పోలియో వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించి పిల్లలను వ్యాక్సినేషన్ కేంద్రాలకు తీసుకురావడంలో సహకరించారు. సిబ్బంది పాంప్లెట్లు పంపిణీ చేస్తూ, పోలియో నిరోధకతపై చర్చలు నిర్వహించి, పిల్లల ఆరోగ్య రికార్డులు పరిశీలించారు. మిస్ అయిన పిల్లలను గుర్తించి చుక్కలు వేయించే చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది కృషిని ప్రశంసిస్తూ, మన పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పది, ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొనాలి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి కృషితో మనం పోలియో రహిత సమాజం

**దిశగా ముందుకు సాగుతున్నాం**

**డాక్టర్ నాగరాజు పి హెచ్ సి కమలాపూర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, హనుమకొండ జిల్లా డీఎంఎండ్హెచ్ఓ ఆధ్వర్యంలో అక్టోబర్ 12, 2025న బూత్ స్థాయిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విజయవంతంగా ముగిసింది. మొత్తం 99% మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా ఈ కార్యక్రమం లక్ష్యాన్ని సాధించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ు గ్రామ ప్రజల సహకారం, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సేవకుల సమన్వయంతో ఈ కార్యక్రమం సజావుగా సాగింది. ప్రతి ఒక్కరి కృషితో మనం పోలియో రహిత సమాజం దిశగా ముందుకు సాగుతున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ అబ్జర్వర్ శ్రీనివాస్ కమలాపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం మరియు పిహెచ్సి కమలాపూర్ పోలియో బూత్‌లను సందర్శించి కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. సిబ్బంది కృషి, ప్రజల పాల్గొనడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిడిఎంఓలు, హెచ్ఈఓ, రూట్ సూపర్వైజర్లు, పిహెచ్ఎన్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వాలంటీర్ వర్కర్లు తదితరులు చురుకుగా పాల్గొన్నారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ు మన పిల్లల ఆరోగ్యం మన బాధ్యత. ప్రతి తల్లిదండ్రి పిల్లలకు పోలియో చుక్కలు వేయించటం ద్వారా దేశంలో పోలియో నిర్మూలన దిశగా ముందడుగు వేయవచ్చు అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల చైతన్యం సిబ్బంది సమన్వయం ప్రభుత్వ మార్గదర్శకతతో కమలాపూర్ పిహెచ్సి పల్స్ పోలియో కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచింది.



# కన్నుల పండువగా మహబూబియా పాఠశాల 1975-76 బ్యాచ్ స్వర్ణోత్సవం

**యాభై ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమేకం - జ్ఞాపకాల సవ్వడి**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహబూబియా ఉన్నత పాఠశాల 1975%-76 SSC బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కన్నుల పండువగా స్వర్ణోత్సవ సమావేశాన్ని జరుపుకున్నారు. సుమారు యాభై సంవత్సరాల తరువాత తమ పాత స్నేహితులు, తరగతి మిత్రులు, గురువులను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమం హంటర్ రోడ్‌లోని మురారి అపార్ట్‌మెంట్ వేడుకల మందిరంలో రోజు అంతా ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి బేతి శంకరలింగం అధ్యక్షత వహించారు. నాటి విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు, పాఠశాల అనుభవాలు, గురువులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. స్వర్ణోత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు తోట సంపత్ మాట్లాడుతూ - మహబూబియా పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నాలుగు దశాబ్దాల క్రితమే నిర్వహించి వందకు పైగా పూర్వ విద్యార్థులను కలిపాం. అప్పుడు అందుబాటులో ఉన్న పదిమంది గురువులను ఆహ్వానించి సత్కరించాం. ఈసారి యాభై సంవత్సరాల సందర్భంగా స్వర్ణోత్సవంగా మరోసారి కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు. కార్యవర్గ సభ్యుడు పొన్న హరినాథ్ మాట్లాడుతూ, స్నేహం జీవితాంతం నిలిచేది. బాల్య స్నేహం మాత్రం ఎప్పటికీ చెరిగిపోదు. అందుకే ఈ స్వర్ణోత్సవాన్ని ఆరు నెలలపాటు ప్రణాళికతో ఏర్పాటుచేశాం. ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్థిరపడిన మిత్రులందరినీ సంప్రదించి ఆహ్వానించాం అని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న కుటుంబ సభ్యులు ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. తమ ప్రస్తుత జీవన విధానం, సాధనల గురించి పంచుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాలను కొనసాగించాలని సీనియర్ జర్నలిస్టు పి.వి. మదన్ మోహన్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటో జర్నలిస్టులు దాసరి శ్రీను, మధర కిషోర్, గంగాధర్, హరిబాబు, విజయకుమార్, మహేశ్, మురళీధర్, హరగోపాల్, అశోక్, వెంకటమల్లు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే

**సీఎం రేవంత్ రెడ్డి**

**ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఖరారు**

**తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం**

**24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి**

**దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ**

**ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం**

**సూర్యాపేట, జై భీమ్ న్యూస్**

తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు. ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్ రెడ్డి ఆశయాలకు దక్కే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



# ఆటోలోనే నిండు గర్భిణీ స్త్రీ ప్రసవం

**ఆశా కార్యకర్తల చొరవకు ప్రశంసలు!**




**జనగామ జిల్లా జై భీమ్ న్యూస్ రిపోర్టర్**

జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామం వద్ద ఆదివారం ఉదయం ఓ అరుదైన ఘటన చోటుచేసుకుంది. అంబులెన్స్ ఆలస్యం కావడంతో, అదే గ్రామానికి చెందిన శ్రీశైలం అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో గర్భిణి కనకలక్ష్మిని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా, నెల్లుట్ల వద్దకు రాగానే ఆమెకు తీవ్రమైన పురిటి నొప్పులు మొదలయ్యాయి. తక్షణమే ఆటో ఆపి ఆశా కార్యకర్తలకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన శ్రీశైలం చొరవ చూపగా, ఆశా కార్యకర్తలు అరుణ, పుష్ప, ఉమ వెంటనే స్పందించి రోడ్డుపైనే ప్రసవం విజయవంతంగా నిర్వహించారు. గర్భిణి కనకలక్ష్మి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, శిశువును సురక్షితంగా ఆస్పత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ శ్రీశైలం, ఆశా కార్యకర్తల తక్షణ స్పందనను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, స్థానిక ప్రజలు హృదయపూర్వకంగా అభినందించారు.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ జై భీమ్ న్యూస్**



రాజన్న ఆలయం బంద్ అవుతుందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని. భక్తుల విశ్వాసాలు, ప్రజల సూచనలు, సలహాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి మరియు విస్తరణ పనులు చేపడతామని చెప్పారు. ఆలయ మూసివేత ఉండదు. స్వామివారికి నిత్య పూజలు, సేవలు యథావిధిగా కొనసాగుతాయి అని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణ పనుల సమయంలో రాజన్నకు మొక్కులు మరియు ఇతర పూజా కార్యక్రమాల కోసం భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, విస్తరణకు భక్తులందరూ సహకరించాలి. ఈ పనులు పూర్తయ్యాక రాజన్న ఆలయం మరింత అద్భుతంగా రూపుదిద్దుకుంటుంది అని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ గారు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హన్మకొండలోని సర్క్యూట్ హౌస్ వద్ద ఉన్న మాధవ రెడ్డి నివాసానికి వెళ్లి కాంతమ్మ చిత్ర పటానికి నివాళు లర్పించారు. తరువాత ఆయన దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. కాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల సమస్యల స్వీకరణ**

**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొంటూ ౹ ప్రజల వివిధ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలను స్వీకరించడానికి కలెక్టరేట్ సమావేశ హాలులో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత శాఖాధికారులు హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి, పరిష్కార చర్యలు తీసుకునేలా సూచనలు జారీ చేసినట్లు చెప్పారు. కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు ౹ ప్రజల సమస్యలు నేరుగా విని తక్షణ చర్యలు తీసుకోవడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వివరించాలి అని తెలిపారు. జిల్లా ప్రజలు తమ అర్జీలను అవసరమైన ఆధార పత్రాలతో పాటు సమర్పించాలని, ప్రతి సమస్యను సంబంధిత విభాగానికి తరలించి సమయానుకూల పరిష్కారం అందించడానికి ప్రయత్నాలు జరుగుతాయని కలెక్టర్ వివరించారు.

# వరంగల్ కలెక్టరేట్‌లో నేడు ప్రజావాణి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపు**




**వరంగల్, జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నేడు (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ వివరాల ప్రకారం ౹ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులను స్వీకరించి తగిన చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ అర్జీలను అవసరమైన ఆధార పత్రాలతో సమర్పించి, ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. అలాగే, ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు, మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

# కార్ల అమ్మకాల్లో టాటా మోటార్స్ సరికొత్త రికార్డ్

**వెనకబడ్డ హ్యుందాయ్!**

**సెప్టెంబర్‌లో టాటా మోటార్స్ ఆల్ టైమ్ రికార్డ్ అమ్మకాలు**

**మార్కెట్ లీడర్‌గా మారుతీ సుజుకీ స్థానం మరింత పటిష్టం**

**అమ్మకాల్లో వెనకబడిన హ్యుందాయ్, కియా ఇండియా**

**ప్యాసింజర్ వాహనాల విక్రయాల్లో**

**మొత్తం 6 శాతం వృద్ధి నమోదు**

**టూవీలర్ విభాగంలో హీరో మోటోకార్ప్ హవా,**

**హొండాకు షాక్**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

భారత ఆటోమొబైల్ మార్కెట్లో దేశీయ దిగ్గజం టాటా మోటార్స్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో అత్యధిక రిటైల్ అమ్మకాలను నమోదు చేసి ఆల్ టైమ్ రికార్డును నెలకొల్పింది. ఇదే సమయంలో మార్కెట్ లీడర్ మారుతీ సుజుకీ తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకోగా, హ్యుందాయ్, కియా వంటి విదేశీ సంస్థలు అమ్మకాల్లో వెనుకబడ్డాయి. వాహన్ పోర్టల్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం ఈ వివరాలు వెల్లడయ్యాయి. వివరాల్లోకి వెళితే.. సెప్టెంబర్ నెలలో టాటా మోటార్స్ ఏకంగా 40,594 కార్లను విక్రయించింది. ఒక్క నెక్సాన్ మోడల్ కార్లే 22,500 యూనిట్లకు పైగా అమ్ముడవడంతో, కంపెనీ చరిత్రలోనే ఇది అత్యధిక రిటైల్ అమ్మకాల రికార్డుగా నిలిచింది. దీంతో గత ఏడాది సెప్టెంబర్‌లో 11.52 శాతంగా ఉన్న టాటా మార్కెట్ వాటా, ఈసారి 13.75 శాతానికి పెరిగింది. మరోవైపు, ప్యాసింజర్ వాహనాల విభాగంలో మారుతీ సుజుకీ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. సెప్టెంబర్‌లో 1,23,242 వాహనాలను విక్రయించి 41.17 శాతం మార్కెట్ వాటాను కైవసం చేసుకుంది. గతేడాదితో పోలిస్తే కంపెనీ అమ్మకాలు, మార్కెట్ వాటా స్వల్పంగా పెరిగాయి. మూడో స్థానంలో మహీంద్రా %ఽ% మహీంద్రా నిలిచింది. థార్, స్కార్పియో మోడళ్ల ఆదరణతో ఆ సంస్థ 37,659 వాహనాలను విక్రయించి 12.58 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. అయితే, ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా అమ్మకాలు మాత్రం నిరాశపరిచాయి. గత ఏడాది ఇదే నెలలో 38,833 కార్లను అమ్మిన హ్యుందాయ్, ఈసారి 35,812 యూనిట్లకే పరిమితమైంది. దీంతో కంపెనీ మార్కెట్ వాటా 13.72 శాతం నుంచి 11.96 శాతానికి పడిపోయింది. దాని అనుబంధ సంస్థ కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్ మోటార్ కూడా మార్కెట్ వాటాను స్వల్పంగా కోల్పోయాయి. మొత్తం మీద, సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 6 శాతం పెరిగి 2,99,369 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇక ద్విచక్ర వాహనాల విభాగానికి వస్తే, హీరో మోటోకార్ప్ తన మార్కెట్ వాటాను 22.48 శాతం నుంచి 25.1 శాతానికి పెంచుకుంది. అయితే, దాని ప్రధాన పోటీదారు హొండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా మార్కెట్ వాటా 27.7 శాతం నుంచి 25.05 శాతానికి తగ్గింది. టీవీఎస్ మోటార్ కంపెనీ తన వాటాను పెంచుకోగలిగింది. మొత్తం మీద టూవీలర్ రిటైల్ అమ్మకాలు 6.5 శాతం పెరిగాయి.

# ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంఘటన శ్రీయన్ అభియాన్ పార్టీ పునర్నిర్మాణానికి మొదటి అడుగు






**పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

పారదర్శకత,నిబద్ధత, సామర్థ్యం ,కార్యకర్తల అభిమానం కలిగిన వారికే సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని వరంగల్ ,హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు.ఆదివారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పత్రిక సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్,మసూద్,రేణుక కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ కూడా పాల్గొన్నారు. నూతన డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం హనుమకొండ,వరంగల్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అభియాన్ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డీ.సీ.సీ) బలోపేతం చేయడం కోసం. జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా పునఃసంఘటనా కార్యక్రమం చేపడుతున్నాం అని ఆయన వెల్లడించారు. డీ.సీ. సీ అధ్యక్షులను ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవిదారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు,సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంతమందికి మాత్రమే పరిమితం కాకుండా, ఎస్సీ,ఎస్టీ, ఓ.బీ సీ , మైనారిటీలు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు నాయకత్వావకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చునని . వినయంతో, దూరదృష్టితో, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. నూతన అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రతి నియోజకవర్గ ముఖ్య నేతలతో సంప్రదింపులు చేస్తామని తెలిపారు.

**ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్ ల పర్యటన కార్యాచరణ వివరాలు :**

13/10/2025 రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా స్థాయి ముఖ్య నాయకులు,ప్రతినిధులతో మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశాలు ఉంటాయని వెల్లడించారు. 14/10/2025 రోజున డీ.సీ.సీ వరంగల్ లో మీడియా సమావేశం అనంతరం

**పరకాల నియోజవర్గ పరిధిలో సమీక్ష సమావేశం..**

16/10/2025 తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం.

17/10/2025 వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం

18/10/2025 రోజున నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం ఉంటాయని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈ.వి శ్రీనివాస్ రావు,మహిళా అధ్యక్షురాలు బంక సరళ,ఫ్లోర్ లీడర్. తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,ఏఎంసీ చైర్మన్ ఝాన్సీ రాణి,డీసీసీ ఫ్రంటల్ చైర్మన్ లు విక్రమ్,వెంకట్,వెంకట్ రెడ్డి,శ్రవణ్,సాగరిక,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష పదవులకు అంతులేని పైరవీలు

**నామినేటెడ్ పదవులలో స్థానికేతర్ల**

**క్రిమినల్ నేరచరిత్ర కలిగిన వాళ్ళు ముందు వరుసలో ఉంటున్నారు**

**భూకబ్జాదారులే అధ్యక్ష పదవికి ఆర్జి పెట్టుకున్నారు**

**కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు లోతైన పరీక్ష**

**జెండా పట్టినోలకు దారి చూపండి**

**పదవుల కోసం పాకులాడే వాళ్లంతా పార్టీలు మారినోల్లె**

**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆంధ్ర ప్రాంత నాయకులే డిసిసి జిల్లా అధ్యక్షులుగా ప్రధాన రేసులో ముందు ఉంటున్నారని నిజమైన కాంగ్రెస్ నాయకులు మనోవేదన చెందుతున్నారు. అన్ని జిల్లాల స్థానిక నాయకులు మంత్రులు ప్రజాప్రతినిధులు ఆంధ్ర వ్యక్తులనే జిల్లాల వారిగా డిసిసి అధ్యక్షులుగా బలపరచడానికి నాయకుల వ్యక్తిగత సిఫారసు లేఖలను ఇస్తూ పైరవీలు చేయడానికి ఎక్కడ వెనుకాడటం లేదు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర కుట్రని చీల్చి చెండాడి చేదించిన నిజమైన కాంగ్రెస్ వాదులు, కాంగ్రెస్ నాయకులు నిరుత్సాహంలో నారాజ్ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు నడుస్తుండగా, గప్పుడు ఎవడీ పెత్తనం నడిచిందో గిప్పుడు గాడే మళ్లీ చొచ్చుకొస్తున్నాడు. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీలో కల్తీ గాడు ఎవడు? కమ్మనోడు ఎవడు? తెలంగాణ ప్రాంత వాస్తవ్యులు ఎవరు? ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చి స్థిరపడి తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రహస్యంగా మంటలు పెడుతున్న నాయకులు ఎవరో ? కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ పదవుల నిర్ధారణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ముందస్తుగా పసిగట్టకుండానే సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ మున్సిపాలిటీ ఎన్నికల ముందు అధికార పార్టీ తరఫున నామినేటెడ్ పదవులకు దరఖాస్తుల ఆహ్వానం కోసం ప్రకటనలు విడుదల చేస్తుండడం భలే వింతగా ఉందని రాష్ట్ర ప్రజలు విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటంతో తెచ్చుకున్న ప్రభుత్వాన్ని ముఖ్య సలహాదారులు మొదలుకొని మంత్రులు ప్రజాప్రతినిధులు తలో వైపు చీల్చుతుండడం ముఖ్యమంత్రి పసిగట్ట లేకపోవడం తన ఉన్నత భావాలతో కలిగిన పరిజ్ఞానానికి అగ్ని పరీక్ష లాంటిదిగా తెలంగాణ ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీకి పరీక్ష పెడుతున్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలను పరిశీలిస్తుంటే పార్టీలు మారితే చాలు పదవులు దక్కుతాయని తెలుపగానే అధికార పార్టీలోనికి వలసల బాటలు బారులు తీరుతున్నప్పటికీ " గీ" వీళ్ళే తెలంగాణ ప్రజలను నిండా ముంచి అధికారంలోనికి వస్తున్న పార్టీలలోనికి చెక్కర్లు కొడుతూ తిరుగుతున్నారని అలాంటి వాళ్లంతా ప్రజలను చిత్రహింసలు పెట్టి అక్రమంగా దోచుకుని,చదువు చాత్రం లేకుండా విపరీతమైన క్రిమినల్ కేసులతో భూకబ్జా కేసులతో నేరచరిత్ర కలిగినోళ్లంతా ఎమ్మెల్యే లేఖల కోసం వెంపర్లాడుతున్నారు. ఎలాంటి పదవులు లేకుండా కాంగ్రెస్ గెలుపులో అండగా నిలిచిన సామాన్య కార్యకర్తలు ప్రభుత్వం ఏర్పడ్డాక ఆకలి చావులతో అల్లాడుతుంటే, గత పది సంవత్సరాలు అక్రమంగా దోసుకున్న మోసగాళ్లు మరొక్క ఐదు సంవత్సరాలు దోచుకోవడానికే అధికార పార్టీ అండదండలను పుష్కలంగా ఉపయోగించుకోవడానికి పార్టీలు మారుతూ పల్టీలు కొడుతున్నారు. సీఎం సాబ్ కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడడానికి రాష్ట్ర ఇంటిలిజెంట్స్ నివేదికల ఆధారంగా అన్ని జిల్లాల డిసిసి అధ్యక్ష పదవులను కేటాయిస్తారా.. ఎమ్మెల్యేలు మంత్రులు ప్రధాన నాయకులు సిఫార్సు చేస్తున్న బ్రోకర్ నాయకులకు పెద్దపీట వేస్తారా... అనే దానిపై మీ గౌరవం ఆధారపడి ఉంటుందని మాత్రం మర్చిపోకండి సుమా అంటూ .. తెలంగాణ రాష్ట్రంలోని కరుడుగట్టిన కాంగ్రెస్ తెలంగాణ ప్రాంత స్థానిక నాయకులు విన్నవించుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, తెలంగాణేతర నాయకులను పెంచి పోషిస్తే ప్రజలు చూపించబోయే రాజకీయ విధ్వంసాలను తట్టుకోలేరు సుమా జాగ్రత్త అంటూ ప్రజాస్వామ్యవాదుల వాదనను తెలంగాణ ప్రజల బాధను కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టనైనది. నిజాయితీని ఆదరిస్తారా... ఆగౌరవపరుస్తారా... మీ చేతుల్లోనే ఉంది...తేల్చుకొండంటూ కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు.

**- బండారి సుమన్,**
**హనుమకొండ జిల్లా జై భీమ్ ప్రతినిధి**



# పోలియో సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో విశేష విజయవంతం

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా పోలియో సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 84,301 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో ప్రారంభించగా, అందులో 83,282 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్టు తెలిపారు. దీంతో మొత్తం 98.7 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఆయన వెల్లడించారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ నేడు, రేపు ఇంటింటికి తిరిగి వెళ్లి మిగిలిన పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరూ మిగిలిపోకుండా ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి జిల్లా పరిపాలన, ఆరోగ్య సిబ్బంది, ఆంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు కృషి చేశారని ఆయన ప్రశంసించారు. ప్రజల సహకారంతో హనుమకొండ జిల్లా పోలియో రహిత జిల్లాగా నిలిచే దిశగా మరో అడుగు వేసిందని డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ తరఫున తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ %-% పోలియో చుక్కలు మీ పిల్లల ఆరోగ్య రక్షణకు అవసరమైన ముఖ్యమైన టీకాలు. ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకూడదు అని డాక్టర్ అప్పయ్య అన్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణలో, ప్రతి గ్రామం, నగరంలోని బూత్ కేంద్రాల్లో ఈ కార్యక్రమం పర్యవేక్షించబడిందని, పిల్లలందరికీ టీకా అందించేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని తెలిపారు.



## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



# సుప్రీమ్ కోర్ట్ చారిత్రాత్మక తీర్పు



జర్నలిస్టుల రక్షణకు కొత్త చట్టం అమలు

న్యూ ఢిల్లీ జై భీమ్ న్యూస్

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల భద్రత, స్వేచ్ఛ, గౌరవ రక్షణ కోసం సుప్రీమ్ కోర్టు చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకుంది. భారత ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబంగా భావించే మీడియా ౹ ప్రత్యేకంగా జర్నలిస్టుల భద్రతను కాపాడేందుకు కట్టుదిట్టమైన చట్టం రూపొందించాల్సిన అవసరాన్ని గుర్తించిన సుప్రీమ్ కోర్టు, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి సూచనలు జారీ చేయగా, ప్రభుత్వం వెంటనే స్పందించింది. దీని ఫలితంగా కొత్త జర్నలిస్టు రక్షణ చట్టం (జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఆక్ట్ 2025) ను ఆదివారం, 13 అక్టోబర్ 2025 నుండి అమల్లోకి తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం, జర్నలిస్టులపై జరిగే దాడులు, బెదిరింపులు, హత్యాయత్నాలు, సోషల్ మీడియా దౌర్జన్యాలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు వంటి చర్యలపై ఇకపై కఠిన శిక్షలు విధించబడతాయి.

**కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం**

**జర్నలిస్టులపై దాడి చేసినవారిపై "రౌడీ షీట్" తెరవాలి.**

**అవసరమైతే పిడియాక్ట్ (పీడీ ఆక్ట్) కింద కేసులు నమోదు చేయాలి.**

జర్నలిస్టులపై బెదిరింపు సందేశాలు పంపిన వారు, లేదా సోషల్ మీడియాలో వ్యక్తిగత పరువుకు భంగం కలిగించినవారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదవుతాయి. రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టు ప్రొటెక్షన్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం ౹ మీడియా స్వేచ్ఛను కాపాడటం, వృత్తి ధర్మాన్ని గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను బలపరచడం. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 350కి పైగా జర్నలిస్టులు దాడులకు గురైనట్లు వివిధ మీడియా సంఘాలు నివేదికలు ఇచ్చాయి. వారిలో పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు, కొందరు ప్రాణాలు కోల్పోయారు. ఆ సంఘటనలన్నీ సుప్రీమ్ కోర్టు దృష్టికి తీసుకురాగానే, న్యాయమూర్తులు కఠినమైన వ్యాఖ్యలు చేశారు ౹ "మీడియాపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి" అని వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల భద్రత పట్ల సుప్రీమ్ కోర్టు సీరియస్‌గా వ్యవహరించడం మీడియా వర్గాల్లో ఆనందం నింపింది. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్, నేషనల్ యూనియన్ ఆఫ్ రిపోర్టర్స్, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా వంటి సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి.




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**వీరి ప్రకటనలో..**

"ఇది జర్నలిస్టులకు ఒక చట్టపరమైన రక్షణ కవచం. ఇప్పటి వరకు మేము ఎదుర్కొన్న హింస, ఒత్తిడి, రాజకీయ ప్రతీకారాల నుండి ఇది మమ్మల్ని రక్షిస్తుంది" అని పేర్కొన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ "మీడియా ప్రజల వాణి. వారిపై దాడి జరగడం ప్రజాస్వామ్య మూల్యాలకు విరుద్ధం. ఇకపై ఎవరైనా జర్నలిస్టులను బెదిరించినా, దాడి చేసినా కఠిన చర్య తప్పద" అని హెచ్చరించారు. న్యాయవర్గాలు, రాజకీయ విశ్లేషకులు ఈ చట్టాన్ని ప్రజాస్వామ్యానికి కొత్త మలుపు అని అభివర్ణించారు. ప్రజలకు నిజమైన సమాచారం అందించే మీడియా పాత్ర మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇక జర్నలిస్టులు భయపడకుండా, స్వేచ్ఛగా తమ వృత్తిని నిర్వర్తించగల వాతావరణం ఏర్పడబోతోంది. జర్నలిస్టు స్వేచ్ఛ కాపాడితేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది ౹ ఇదే ఈ చట్టం ఆత్మ.

# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే


ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



# ఆశా వర్కర్ల సంఘానికి గుర్తింపు

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అడిషనల్ కమిషనర్ ఈ గంగాధర్ చేతుల మీదుగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మైముద అందుకున్నారు. ఈ సందర్భంగా మైముద మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఆశ వర్కర్స్ ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. కనీస వేతనం లేకుండా సంవత్సరాల తరబడి పనిచేస్తున్నామన్నారు. రాష్ట్వ్యాప్తంగా ఆశా వర్కర్స్ సమస్యలు తివ్రంగా ఉన్నాయని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ బతుకులు మారడం లేదని తెలిపారు ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశాలకు న్యాయం చేయడమేనని, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కార కొరకు మరియు18 వేల ఫిక్స్ జీతం ప్రభుత్వం ప్రకటించే వరకు పోరాడుతుందని అదేవిధంగా రాష్ట్వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లందరూ కూడా ఆశా వర్కర్స్ యూనియన్ ని బలోపేతం చేసుకొని అందరూ కూడా ఎజెండాతో ముందుకు వెళ్లడానికి ఐక్యతగా కదిలి రావాలని ఈ సందర్భంగా తెలిపారు




## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE






# 'ప్రతిఘటన' చిత్రానికి 40 ఏళ్లు... విజయశాంతి భావోద్వేగ స్పందన

తెలుగు సినీ చరిత్రలో మహిళా ప్రాధాన్య చిత్రాలకు ఓ కొత్త దారి వేసిన 'ప్రతిఘటన' విడుదలై నేటికి 40 సంవత్సరాలు పూర్తయింది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, ఆ చిత్రంతో లేడీ సూపర్‌స్టార్‌గా ఎదిగిన విజయశాంతి సోషల్ మీడియా వేదికగా తన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సినిమా తన కెరీర్‌లో ఒక మైలురాయి అని, తనకు ఎప్పటికీ ప్రత్యేకమని ఆమె పేర్కొన్నారు. తన కెరీర్‌లో 'ప్రతిఘటన'కు ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. "నన్ను సూపర్‌స్టార్‌గా నిలబెట్టిన సంచలన చిత్రం ప్రతిఘటన" అని ఆమె తన పోస్టులో తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రాన్ని అందించిన దర్శకుడు టి. కృష్ణ, ఉషాకిరణ్ మూవీస్ అధినేత రామోజీరావులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, 'ఈ దుర్యోధన దుశ్శాసన' వంటి ఐకానిక్ పాటను అందించిన గేయ రచయిత వేటూరి సుందరరామమూర్తిని కూడా ఆమె స్మరించుకున్నారు. చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 1985 అక్టోబర్ 11న విడుదలైన 'ప్రతిఘటన' అప్పట్లో ఓ పెను సంచలనం. రాజకీయ అండతో సమాజంలో అరాచకాలు సృష్టిస్తున్న ఓ రౌడీని, ఓ సామాన్య మహిళ ఎదిరించిన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది. మహిళల పోరాట పటిమకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి, విజయశాంతిని తెలుగు సినిమా అగ్ర కథానాయికగా నిలబెట్టింది. విడుదలై నాలుగు దశాబ్దాలు గడిచినా, ఈ చిత్రం ఇప్పటికీ ఎంతోమందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. 'ప్రతిఘటన' ప్రస్తుతం ఈటీవీ విన్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

# నటుడు శ్రీకాంత్ భరత్‌పై దేశద్రోహం కేసు పెట్టాలని ఎమ్మెల్సీ ఫిర్యాదు

జాతిపిత మహాత్మాగాంధీపై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ చేసినట్లుగా చెబుతున్న అనుచిత వ్యాఖ్యల వివాదం తీవ్ర రూపం దాల్చింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరి, సదరు నటుడిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి, శ్రీకాంత్ భరత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట్ బల్మూరి మీడియాతో మాట్లాడుతూ, వాక్ స్వాతంత్ర్యం పేరుతో కొందరు హద్దులు మీరుతున్నారని మండిపడ్డారు. గాడ్సే వారసులమని చెప్పుకునే వారే గాంధీజీపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీకాంత్ భరత్ చేసిన వ్యాఖ్యలపై సినీ పరిశ్రమ పెద్దలు కూడా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలోనే 'మా' అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణును కలిసి, శ్రీకాంత్ భరత్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరతామని వెంకట్ బల్మూరి తెలిపారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలిపెట్టేది లేదని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో శ్రీకాంత్ భరత్‌పై ఫిర్యాదులు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, పోలీసులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# సీఎం స్టాలిన్ చేతుల మీదుగా కలైమామణి పురస్కారం అందుకున్న సాయిపల్లవి

కళారంగంలో విశేష కృషి చేసిన ప్రతిభావంతులను తమిళనాడు ప్రభుత్వం సత్కరించింది. చెన్నైలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను "కలైమామణి" పురస్కారాలను ప్రదానం చేశారు. మొత్తం 90 మంది కళాకారులు వివిధ విభాగాలలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. 2021 సంవత్సరానికి గాను నటనా విభాగంలో ప్రముఖ నటి సాయిపల్లవి ఈ పురస్కారానికి ఎంపిక కాగా, ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా ఆమెకు అవార్డును అందజేశారు. అలాగే, నటులు ఎస్.జే. సూర్య, విక్రమ్ ప్రభు తదితరులు కూడా పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. సంగీతం, నృత్యం, నాటకం, సినిమా వంటి విభాగాల్లో విశేష కృషి చేసిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి సత్కరించింది. కలైమామణి పురస్కారం తమిళనాడులో కళారంగానికిచ్చే అత్యున్నత గౌరవంగా పరిగణించబడుతుంది. ఈ పురస్కారాల ద్వారా కళా సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# నాన్న సూసైడ్ కి నేను కారణం కాదు: రంగనాథ్ తనయుడు నాగేంద్ర!



తెలుగు తెరకి ఒక నిండుదనాన్ని తీసుకొచ్చిన నటులలో రంగనాథ్ ఒకరు. గంభీరమైన రూపం .. వాయిస్ ఆయన సొంతం. వందలాది సినిమాలో నటించిన రంగనాథ్, ఆ మధ్య సూసైడ్ చేసుకుని చనిపోయారు. ఆ సంఘటన ఆయన అభిమానులను కదిలించి వేసింది. ఆయన తనయుడు నాగేంద్ర కుమార్ తాజాగా సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మా నాన్నగారు చాలా గంభీరంగా .. హుందాగా కనిపించేవారు .. కానీ నిజానికి ఆయన చాలా సెన్సిటివ్. దగ్గర బంధువులంతా మా ఇంట్లోనే ఉండేవారు. వాళ్లను పోషించే బాధ్యత తనపై ఉండటం వలన, హీరో ఛాన్సులు మాత్రమే చేస్తానని వెయిట్ చేయలేకపోయారు. అమ్మకి ప్రమాదం జరిగిన తరువాత మంచంలోనే ఉండేది. ఫ్యామిలీని చూసుకోవడానికి అవసరమైన డబ్బు కోసమే నేను 'దుబాయ్' వెళ్లాను. అమ్మకి నేను కూడా సేవలు చేశాను .. అందుకు అవసరమైన డబ్బు కోసమే దుబాయ్ వెళ్లానని నాన్న బయటివాళ్లకి చెప్పకపోవడం వలన, అందరూ నన్ను అపార్థం చేసుకున్నారు" అని అన్నారు. "మా అమ్మను మా నాన్నగారు ఒక్కరే చూసుకోలేకపోతున్నారని నేను పెళ్లి చేసుకున్నాను. ఆ అమ్మాయి చాలా మంచిది. కాకపోతే అంత కలుపుగోలు మనిషి కాదు. అందువలన మనస్పర్థలు వచ్చాయి. ఆ కారణంగా మేము వేరే వెళ్లిపోవలసి వచ్చింది. తన సంపాదన – ఖర్చు గురించి అడగడం నాన్నకి ఇష్టం ఉండేది కాదు. అందువలన నేను ఎప్పుడూ అడగలేదు. దాంతో తండ్రిని పట్టించుకోలేదనే ప్రచారం జరిగింది. ఆయనను అభిమానించే వాళ్లంతా ఇప్పటికీ నాపై కోపంతోనే ఉన్నారు. కానీ నిజానికి నేను నా ఫ్యామిలీని ఎప్పుడూ నిర్లక్ష్యం చేసింది లేదు" అని చెప్పారు.